


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శనివారం | 13 సెప్టెంబర్ 2025


# తెలుగోడి కోసం తెలుగుదేశం



- ప్రపంచంలో ఉన్న తెలుగు వారికి మేమున్నామంటూ నారా లోకేష్ భరోసా,,
- అధికారం కంటే బాధ్యత గానే ప్రజాసేవలో
- నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు
- నేపాల్ సంక్షోభంలో తెలుగు ప్రజల కోసం జగన్ కనీసం ప్రభుత్వానికి వినతి అయినా చేశారా?
- ప్రతిపక్ష హెూదా మీద ఉన్న శ్రద్ధ ప్రజల పైన లేదా?
- ఎవరు అవునన్నా కాదన్నా తెలుగు జాతి కోసం నిలబడతాం
- రాజంపేట నియోజకవర్గ సమస్యల కోసం ప్రజా దర్బార్
- వారంలో రెండు రోజులు కేటాయింపు
- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు,
- రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు,,




రాజంపేట, మేజర్ న్యూస్:

తెలుగోడికి కష్టం వస్తే మేమున్నామంటూ అన్ని పనులు ఆపేసి వారి శ్రేయస్సు ప్రథమ కర్తవ్యం భావించి కూటమి ప్రభుత్వం తరఫున యువనేత నారా లోకేష్ తీసుకున్న చర్యలు నిజంగా స్ఫూర్తిదాయకమని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం ఆయన రాజంపేట పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు వారికి ఆపద అనేపదం వినబడితేచాలు వారు ప్రపంచంలో ఎక్కడఉన్న వారిక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అలాంటి మంచి ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించుకొని,వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేలా మంచి నాయకులను ఎన్నుకున్నారని మిగతా 2లో

# చెరువు కబ్జా చూసొద్దాం రండి

తాళ్లపాక చెరువు కబ్జా విషయం ఏడాదిగా అందరి నోళ్లల్లో నానుతూనే ఉంది. ఈ విషయమై అనేక కథనాలు ప్రచురితమవుతున్నా, అధికారులకు ఫిర్యాదులు, లీగల్ నోటీసులు అందుతున్నా, కోర్టు కేసులు ఎదురవుతున్నా చెరువు కబ్జాలను తొలగించడానికి మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ఈ పరిస్థితుల్లో చెరువు ఏ రకంగా కబ్జాకు గురైందో హైవే రోడ్డు నుంచి మొదలు పెట్టి చూసొద్దాం...

2 లో





# వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి మిసెస్ ఇండియా

## -కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదు

## -మిస్సెస్ ఇండియా కవ్వం విజయలక్ష్మికి ఘన సన్మానం

సంబేపల్లిమేజర్ న్యూస్ : సంబేపల్లి మండలం పీఎం కాలనీ గ్రామం మినిమంరెడ్డిగారి పల్లెలో ఓ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి మిస్సెస్ ఇండియా సీజన్-5 గా కవ్వం విజయలక్ష్మి ఎంపికయ్యారు. మిస్సెస్ ఇండియాగా ఎంపికైన కవ్వం విజయలక్ష్మిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. మిస్సెస్ ఇండియాగా ఎంపికైన సందర్భంగా తాను చిన్నప్పటి మిగతా 2లో

# చెరువు కబ్జా చూసొద్దాం రండి

**రాజంపేట, మేజర్ న్యూస్:**
రాజంపేట బస్టాండు నుంచి కడప వైపు మూడు కిలోమీటర్లు వచ్చాక బోయినపల్లి అనే గ్రామం వస్తుంది. అలా పోతూ ఉంటే కుడిపక్కన అన్నమాచార్య విద్యాసంస్థల వాళ్ల ఆర్చి(ప్రవేశ ద్వారం) వస్తుంది. అది తాళ్లపాక రెవెన్యూ గ్రామంలోని 1076/10 సర్వే నెంబరు భూమి. హైవే రోడ్డుకు, తాళ్లపాక చెరువుకు మధ్యలో ఉంటుంది. పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ప్రభుత్వ భూమి. ఇప్పటి రికార్డుల ప్రకారం అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వాళ్ల భూమి. ప్రభుత్వ భూమి వాళ్లకు ఎట్టొచ్చిందంటే ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన సంస్థ) అమ్మింది. ఏ పరిశ్రమ కోసం స్థలం ఇచ్చింది, అసలు ఆ స్థలానికి, దానికి ఏంటి సంబంధం అని చూస్తే వాళ్లు కంప్యూటర్ సెంటర్ పెట్టుకుంటామంటే అమ్మేసిందంట. ఆ స్థలానికి, ఏపీఐఐసీకి ఎలాంటి సంబంధం లేదు. సంబంధం ఉన్నట్లు దొంగ పత్రం కూడా జత చేయకుండానే 2010లో అప్పటి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కంప్యూటర్ సెంటర్ ఓనర్ చొప్పా శశికళకు రిజిస్ట్రేషన్ చేసిచ్చాడు. తర్వాత ఆ డాక్యుమెంటును అనేకసార్లు సరిదిద్దారు(రెక్టిఫికేషన్). చివరికి అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరిట మారింది. యాజమాన్య హక్కులు లేనప్పుడు సబ్ రిజిస్ట్రార్లు ఎలా ఆ రిజిస్ట్రేషనుకు, దిద్దుబాట్లకు ఆమోదముద్ర వేశారని అంటారా? ఆ ట్రస్టును వెనకనుండి నడిపే వ్యక్తి గతంలో ఆ డిపార్ట్మెంట్లో పెద్ద హోదాలో పని చేశాడు. అంతేకాదు పేరు మోసిన స్కాంలో ప్రధాన పాత్ర కూడా పోషించాడు. ఆ డబ్బు, ఆ పలుకుబడి, ఆ పరిచయాలతో ఇలాంటి రిజిస్ట్రేషన్లు ఎన్నో చేయించాడు. ఆర్చిలో నుంచి చెరువులోకి నాలుగు వరుసల సిమెంట్ రోడ్డు ఉంటుంది. అందులో కొంచెం ముందుకెళ్లగానే 1080 సర్వే నెంబరు వస్తుంది. ఇందులో 12 ఎకరాలు ఉంది. అంతా చెరువు తొట్టే! మధ్యలో వేసిందే ఈ సిమెంట్ రోడ్డు. ఇప్పటి రెవెన్యూ రికార్డుల్లో కూడా ఇది చెరువు తొట్టెగానే ఉంది. అదే రోడ్డులో మరికొంత దూరం వెళ్లగానే 1082 సర్వే నెంబర్ వస్తుంది. ఇందులో 8 ఎకరాలు ఉంది. ఇది కూడా ఇప్పటి రికార్డుల ప్రకారం కూడా చెరువు తొట్టే! అయితే ఈ స్థలాన్ని బోయినపల్లి వాసులు స్మశానంగా వాడుకోవడానికి అధికారులు అనధికారిక ఆమోదం తెలిపి ఉన్నారు. అయినాసరే సిమెంట్ రోడ్డు ఆగదు. ఆ రోడ్డులో అలాగే మరికాస్త దూరం వెళ్తే అన్నమాచార్య యూనివర్సిటీ వస్తుంది. ఇది 1085 సర్వే నెంబర్. ఇందులో 18.86 ఎకరాలు ఉంది. పాత రికార్డుల ప్రకారం ఇది చెరువు నీటిమునక ప్రాంతం. కానీ ఇప్పటి రికార్డుల ప్రకారం మొత్తం భూమి అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరిట ఉంది. తాళ్లపాకోళ్లు 1998లో ఈ ట్రస్టు వాళ్ల కుటుంబ సభ్యులకు అమ్మేశారు. అయితే ఆ భూమి తమకెలా వచ్చిందో ఆ డాక్యుమెంట్లో రాయలేదు. నకలు తీసి చూస్తే అధికారిక ఆమోద ముద్ర లేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు ఆ కుటుంబ సభ్యులు వాళ్ల ట్రస్టుకు అమ్మేశారు. ఇక్కడే భవనాలు కట్టి మొదట ఇంజనీరింగ్ కాలేజీ పెట్టారు. ఇప్పటివరకూ మొత్తంగా చూస్తే మెయిన్ రోడ్డు నుంచి కాలేజీ వరకూ సాగిన ప్రయాణంలో అన్నమాచార్య వాళ్లకు ఒక్క సెంటు కూడా నిఖార్సయిన భూమి లేదు. మరో కథనంలో కాలేజీ గేటు నుంచి కుడివైపునకు అంటే చెరువు చుట్టూ ప్రయాణం సాగిద్దాం.




# వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి మిసెస్ ఇండియా

**(మొదటి పేజీ తరువాయి)**చదువుకున్న పాఠశాలను తొలిసారిగా సందర్శించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గురువులు అందించిన స్ఫూర్తితోనే తాను విజేతనయ్యానని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తాను కూడా ఒకప్పుడు మీ స్థానంలో కూర్చొని చదువుకున్నానని కష్టపడితే సాధించలేనిది అంటూ ఏదీ లేదని అందుకు నిదర్శనం నేను మిస్సెస్ ఇండియా ఎంపికవడమేనన్నారు. పట్టుదలతో ప్రయత్నిస్తే మహోన్నత ఆశయాన్ని చేరుకోవచ్చునని ఆమె విద్యార్థులకు సూచించారు. ఒక విద్యార్థి లాగా విద్యార్థుల అందరితో సరదాగా మాట్లాడుతూ ఫోటోలు దిగారు. పూర్వ విద్యార్థిగా ఈ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపి దాతలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ మాట్లాడుతూ మా పాఠశాల పూర్వ విద్యార్థి కవ్వం విజయలక్ష్మి అందాల కిరీటాన్ని అందుకొని గొప్పస్థాయి లో నిలవడం ద్వారా పాఠశాల కీర్తిని పెంచిందన్నారు. చక్కటి రూపంతో పాటు, మానసిక అందం విజయలక్ష్మి సొంతమన్నారు. అందుకే ఆమెను ఈ కిరీటం వరించింది అన్నారు. ఆమె మానసిక పరిపక్వతకు కారణమైన గురువులను, పాఠశాలను గుర్తుకు చేసుకొని ఇక్కడికి రావడం ఆమె గొప్పతనానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి గొప్ప స్థాయికి చేరిన పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆమెను విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు వారధి రెడ్డి, మిస్సెస్ ఇండియా తండ్రి కవ్వం రామాంజులు రెడ్డి, స్థానికులు అర్జున్ రెడ్డి, ఖగేంద్ర రాజు, దేవప్రసాద్ రెడ్డి అమరనాథరెడ్డి, జయ రామ నాయక్,మహబూబ్ బాషా, రెడ్డి శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీ శ్రీ శ్రీమాతమ్మ తల్లి తిరునాళ్లలో ముక్కా వరలక్ష్మమ్మ

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం గోవిందంపల్లి అరుంధతివాడలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మాతమ్మ ఆలయ వార్షిక తిరునాళ్లలో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రజలు ఆమెకు ఘనంగా ఆహ్వానం పలికారు.అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజలో స్థానిక భక్తులతో కలిసి ముక్కా వరలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకుని గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## తెలుగోడి కోసం తెలుగుదేశం

**(మొదటి పేజీ తరువాయి)** ఉన్నారని ఆయన తెలియజేశారు. నేపాల్ లో జరుగు తున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం తరఫున నారా లోకేష్ స్పందించిన తీరు చూస్తుంటే తెలుగువారి కోసం ఆంధ్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వం పని చేస్తున్న తీరును ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని, అనంతపురం పర్యటన ను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేసి బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించి,ఢిల్లీ లోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం తరుపున నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని,కేంద్రం అండతో సమన్వయంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారని, నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారు అన్నారు.

**తెలుగువారికి అండగా,,,**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైందనీ ,నేపాల్ లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని, మరి నేపాల్ లో తెలుగువారు చిక్కుకుంటే జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేకుండా నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలపై కూడా తమ పేటియం బ్యాచ్ తో సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారంటే మరి తెలుగు ప్రజల మీద వైసిపి నాయకులకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది అని , ఎంతసేపు ప్రతిపక్ష హోదా కావాలని గగ్గోలు పెట్టడం తప్ప మరి ఓట్లు వేసే ప్రజల కోసం ఆలోచించే తీరిక వైసిపి అధినేతకు కానీ, వారి అనుచరులకు కానీ లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారనీ, ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడం జరిగిందనీ, తెలుగువారిని రక్షించడంలో, ప్రపంచ వ్యాప్తంగా వారికి అండగా నిలవడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, యువ నేత నారా లోకేష్ తో పాటు అభివృద్ధి ప్రదాత చంద్రబాబు తెలుగు ప్రజల కోసం ఎల్లప్పుడూ దేనికైనా ఎందాకైనా సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా చమర్తి తెలియజేశారు.

# సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా జ్వరాల నియంత్రణ సాధ్యం

**-గాలివీడు,నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శ్వేత, భాను ప్రకాష్**

**గాలివీడు,మేజర్ న్యూస్:** సమాజ భాగస్వామ్యంతోని దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్గుణ్య,మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చు అని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్వేత, భాను ప్రకాష, మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య పేర్కొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు గాలివీడు మండలం లోని నూలివీడు గ్రామంలో ఫ్రైడే డ్రైడేలో భాగంగా స్థానిక పి.హెచ్.సి సిబ్బందితో కలసి డాక్టర్ ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ జయ రామయ్య మాట్లాడుచు ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిపైయబల్ డిసీస్గా గుర్తింతించినదాని ఆయన పేర్కొన్నారు.తీవ్రజ్వరం, చలి,తలనొప్పి, నీరసం,వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరంపై దద్దులు,రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి అన్నారు. వ్యాధిలక్షణాలును బట్టి రక్తపరీక్షలు చేయించుకుని,సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండద తెలిపారు.-.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాదం , మురికి నీటి కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇంటి పరిశాలలో చెత్తాచెదారం లేకుండా నీటి నిల్వంచకుండా చూసుకోవడం చేస్తే వ్యాధులు రాకుండా నివారణ చేయవచ్చని తెలిపారు.ప్రతి శు క్రవారం డ్రై డే పాటించాలని,నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి,ధోమతెరలు వాడాలి కిటికీలకు మెష్ కొట్టించాలి,ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి,ప్రతీ రోజు ఇంటిలో సాయంత్రం లైట్స్ వేసినప్పుడు తలుపులు,కిటికీలు మూసివేయాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు కె.కవిత అహ్మద్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. నూలివీడులో డ్రై డే సందర్భంగా ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఆడపిల్లలే దేశానికి అసలైన ఆస్తి

## - డిప్యూటీ హెచ్.ఈ.ఓ మహమ్మద్ రఫీ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆడపిల్లలే దేశానికి అసలైన ఆస్తి అని లింగ నిర్ధారణ చేయించుకుండా వారిని కాపాడుకుందామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు.మిషన్ శక్తి,భేటీ బచ్చావో భేటీ పడావో,సంకల్ప కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మదనపల్లి అర్బన్ సి.డి.పి.ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు సిడిపిఓ నాగవేణి అధ్యక్షతన నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టుల (మదనపల్లి,వాయల్పాడు,బి.కొత్తకోట,తంబళ్లపల్లి )పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,ఏ.ఎన్ఎంలకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం,ఎమ్.టి.పి చట్టం,ఏ.ఆర్.టి చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లల (0-6) లింగ నిష్పత్తి మన జిల్లాలో 916 ఉందని అనగా 1000మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారన్నారు.లింగ వివక్షత వల్లనే ఇలా జరుగుతుందన్నారు.ఇందుకే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 (పి.సి.పి.ఎన్.డి.టి )అమలు లోకి వచ్చిందన్నారు.దీని ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్టరీత్యా నేరమని ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.స్కానింగ్ అనే ప్రక్రియ గర్భంలో ఉన్న శిశువు యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసు కూవడానికే తప్ప లింగం తెలుసుకోవడానికి కాదన్నారు.ఈ చట్టం దుర్వినియోగం కాకుండా ఉండేందుకే నిఘా ఉంచి డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.లింగ వివక్షతను అంతం చేయడమే కాకుండా బాల,బాలికల లింగ నిష్పత్తిని సమానం చేయడమే ఈ చట్టం ముఖ్య లక్ష్యం.ఎమ్.టి.పి.చట్టం 1971సంవత్సరంలో అమలులోకి వచ్చింది.అవాంఛిత గర్భమును చట్టం నిర్దేశించిన షరతులకు లోబడి శాస్త్రీయంగా గర్భస్రావం చేయడం.12 వారాలలోపు గర్భమును ఒక వైద్యుని అనుమతితో తొలగించడం జరుగుతుంది.20వారాల లోపు గర్భమును ఇద్దరు వైద్యుల అనుమతితో తొలగించడం జరుగుతుందని,తాజాగా ఎమ్.టి.పి చట్టానికి సవరణ 2021లో చేసి గర్భధారణ కాలాన్ని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే 24 వారాల వరకు అనుమతించడం జరిగిందని ఇందులో మెడికల్ బోర్డు అనుమతి తప్పనిసరిగా అవసరమన్నారు.ఏ.ఆర్.టి. చట్టం 2021సంవత్సరము డిసెంబరులో పార్లమెంటులో ఆమోదం పొంది అమలులోకి వచ్చిందని దీనినే సరోగసీ చట్టం అంటారన్నారు.సరోగసి అనగా అద్దె గర్భం.ఒక మహిళ వేరొక దంపతుల తరపున గర్భం దాల్చి బిడ్డకు జన్మను ఇవ్వడం,ఇందుకోసం సంతాన సాఫల్య కేంద్రాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయన్నారు.అనంతరం సిడిపిఓ,డిస్ట్రిక్ మిషన్ శక్తి కోఆర్డినేటర్ నాగవేణి బాలల హక్కులు,మంచి స్పర్శ,చెడు స్పర్శ,పునరుత్పత్తి ఆరోగ్యము,పోషణ మరియు రుతుక్రమ పరిశు భ్రత,లింగ సమానత్వం గురించి అవగాహన కల్పించారు.అనంతరం కర పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిడి.పిఓలు సుజాత,భారతి,భాగ్యమ్మ,ఎసి డిపిఓ సునీత,వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేషన్ ప్రభావతి,మాధవి,ఐ.సిడిఎస్ పర్యవేక్షకులు, ఏ.ఎన్ఎంలు మహిళా పోలీసులు,అంగన్వాడీ టీచర్స్,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలంలోని భాకరాపేట సమీపంలోని బెటాలియన్ సమీపాన నివాసమున్న టీడీపీ సీనియర్ నేత సిగోళ వెంకట సుబ్బయ్య యాదవ్ గారికి అనారోగ్య కారణాల చేత అయిన ఖర్చును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరిగి వారికి అందించే సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఈరోజు చెక్కు పంపిణీని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా అందివ్వడం జరిగినది. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలు చూడకుండా తమ వంతు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది అర్హులకు అనారోగ్య కారణాల చేత వారు చేసుకున్న ఖర్చులను తిరిగి వారికి అందించడం ఒక గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు గారు ఇటువంటి కార్యక్రమాలలో ఎంతో ముందు ఉంటారని ఇవే కాకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందే విధంగా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి గారు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందుకున్న వెంకటసుబ్బయ్య యాదవ్ ఎంతో సంతోషంగా ఉందని తనకు సహాయం అందించిన కూటమి ప్రభుత్వానికి ఇన్చార్జి జగన్మోహన్ రాజు గారికి, మండల కూటమి నాయకులకి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్చార్జి దారపునేని దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విజృంభిస్తున్న విషజ్వరాలు,అంటువ్యాధులు

## - సత్వరమే నివారణ చర్యలు చేపట్టాలి

## - ఏపీ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణ రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గం పరిధిలో పలు గ్రామాల్లో విస్తరిస్తున్న విషజ్వరాలు,అంటువ్యాధులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం విలేజ్ హెల్త్ కమ్యూనిటీ వర్కర్లత నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెరుగుతున్న అపరిశుభ్రత పరిస్థితుల కారణంగానే విష జ్వరాలు విస్తరిస్తున్నాయని వర్కర్లకు వివరించారు.ముఖ్యంగా గ్రామాల్లో నిలువ నీరు నిలిచిపోవడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధిచెంది,వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే అయినప్పటికీ,వారు తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని ఈ నిర్లక్ష్యం కారణంగానే గ్రామాల్లో పరిస్థితి విషమంగా మారుతోందని తెలిపారు.ఈ అంశంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి గ్రామాలలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని, అదేవిధంగా పంచాయతీ సెక్రటరీల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని సింగం రామకృష్ణ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు.



## ములకలచెరువుకు నూతన 108 వాహనం..




**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువుకు నూతనంగా కేటాయించిన 108వాహనాన్ని భవ్య హెల్త్ సర్వీసెస్ రీజినల్ మేనేజర్ పవన్ కుమార్ , జిల్లా మేనేజర్ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడామే లక్ష్యంగా అత్యాధునిక 108వాహనాలతో సర్వీసులు అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం వాహనంలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా అత్యాధునిక విద్యా పరికరాల పనితీరును పరిశీలించారు.ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం సేవలందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలోని రాయచోటి, మదనపల్లె, పీలేరు, రాజంపేట, ములకలచెరువు ప్రాంతాలకు అత్యాధునిక వైద్య సదుపాయాలతో పాటు వెంటిలేటర్ కలిగిన వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రజలకు 108 సేవల అందుబాటులో ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఈఎంటీ ఉమాదేవి, పైలెట్ ఇలియాస్బాషా, షామీర్ బాషా ఉన్నారు.

## 15 నుండి గాలుకుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**సుందుపల్లె మేజర్ న్యూస్:** ఈనెల 15 తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు రాయచోటి డివిజన్లో గల ఆవులకు గేదెలకు నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకి గాలుకుంటూ వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని డాక్టర్ కే విజయ్ కుమార్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ రాయచోటి డివిజన్లో గల సుండుపల్లి మండలానికి 12,250 డోసులు వీరబల్లి మండలాలు 6500 డోసులు ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని ఈనెల 15వ తేదీన ఉపసంచకులు దాసరి మాలకొండయ్య వారిచే పింఛ నందు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాష్ట్రీయ హిందీ దివస్ కార్యక్రమం



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ హిందీ దివస్ హిందీ కార్యక్రమ ఉపాధ్యాయులు కమాల్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు హిందీ నేర్చుకోవడం వలన దేశంలోనే కాక ఇతర దేశాలలోకూడా ధైర్యంగా మన పనులు చేసుకొని రావచన్నారు.హిందీ వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా విరివిగా ఉంటాయన్నారు.పాఠశాల మొత్తం హిందీ పదాలు, బొమ్మలు, రంగుల పేపర్లతో ఎంతో అందంగా తీర్చిదిద్దారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గట్టులో సీనియర్ హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షేక్ జాఫర్ వల్లి గారిని గత 30 స%శ%వత్సరాలుగా హిందీ భాషకు చేసిన సేవకు గుర్తిస్తూ ఘనంగా సన్మానించారు . పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ఇచ్చారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు క్షమిల్ రాజ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ప్రమీల వతి, సరస్వతి, రామచంద్ర, కురుపానంద నాయుడు పాల్గొన్నారు.




## జీవితంపై విరక్తి చెంది వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకల చెరువు మండలం కాలవపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన వృద్ధురాలు వెంకటలక్ష్మి(90) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో వద్ద బాత్రూం లో ఉన్న కరెంట్ హీటర్ కు పట్టుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. అప్పటికే రెండు చేతులు పూర్తిగా కాలిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో డాక్టర్లు సలహా మేరకు తిరుపతి రూయ ఆసుపత్రికి తరలించారు.

# కోన పంచాయితీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన బరకం కుటుంబం



**కలకడ, మేజర్‌న్యూస్:** పీలేరు నియోజక వర్గంలోనికోన పంచాయితీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడంలో బరకం కుటుంబం పాత్ర వెలకట్ట లేనిదని ప్రజాభిప్రాయం. ఈ పంచాయతీ 1954లో ఏర్పడగా ఈ పంచాయతీకి చెందిన బరకం శ్రీనివాసులు రెడ్డి 1977లో జనతా పార్టీకి చెందిన జయప్రకాశ్ నారాయణ ను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారు. కోన పంచాయితీని అన్ని విధాల అభివృద్ధి చేయుటకు కంకణం కట్టుకొని గ్రామంలోని చిన్నచిన్న కుటుంబ సమస్యలను పరిష్కరించేవారు. సమస్యలపై వచ్చిన వారిని నేరుగా అధికారుల వద్దకే తీసుకెళ్లి పనులు చేయించేవారు. ఈ విధంగా పంచాయతీలోని ప్రజల్లో ప్రత్యేకమైన స్థానం సంపాదించారు. ఆ తరువాత 1984లో టిడిపి పార్టీ ఆవిర్భావంతో టిడిపి పార్టీలో క్రియాశీలకకార్యకర్తగా చేరి అప్పటి వాయల్పాడు ఎమ్మెల్యే చింతలసురేందర్‌రెడ్డి సహకారంతో పంచాయతీలని గ్రామాలకు త్రాగునీటి సరఫరా,విద్యుత్ సరఫరా, గ్రామాలకు రోడ్లు వేయించడం జరిగింది. ఆ తరువాత రాజకీయంగా 1999లో ఇండిపెండెంట్గా ఒక్కసారి పార్టీ తరపున ఒక్క సారి సర్పంచ్ గా పోటీ చేసి గెలవడం జరిగింది. ఆ తరువాత బరకం శ్రీనివాస్ రెడ్డి భార్య బరకం శారదమ్మ ఒక్క సారి ఇండిపెండెంట్గా ఎంపీటీసీ గాను ఒక్కసారి పార్టీ తరపున సర్పంచ్ గాను పోటీ చేసి గెలవడం జరిగింది. ప్రస్తుతం బరకం శ్రీనివాసులు రెడ్డి కలకడ మండలం క్లస్టర్ ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. వీరి హయాంలో ప్రజాభిప్రాయం మేరకు గ్రామాలలో సిమెంట్ రోడ్లు, పంచాయతీలోని అన్ని గ్రామాలకు రోడ్లు వేయించడం జరిగింది. మారు మూల గ్రామాలలోని విద్యార్థుల కొరకై పాఠశాల భవనాలను నిర్మించారు, కోన గ్రామంలోని ఉన్నత పాఠశాలకు ఆటస్థలం కొరకై ఒక ఎకరం వారి సొంత భూమిని దానం చేశారు, అదే పాఠశాల గుడి నిర్మాణం కొరకై తమ వంతు సహాయం చేశారు,గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారు, వర్షాభావం లేని సమయంలో నీటి కొరత ఉన్న సందర్భంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు, మండల నిధులతో పంచాయతీ కార్యదర్శి ద్వారా కాలువల నిర్మాణాలు ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేశారు. కోన గ్రామంలోని ముసలమ్మ తోపులో బోర్ వేయించి గ్రామంలోని ప్రతి ఇంటికి మంచి నీటిని సరఫరా చేయించారు. నిరుపేద ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచిత బోర్లు వేయించారు. వీరి హయాంలో ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి చెట్లు ఇతర ఫలరసాల చెట్లు పంపిణీ చేయించారు. రైతులకు బ్యాంకుల



ద్వారా రుణాలు మంజూరు చేయించడం జరిగింది. డ్వాక్రా గ్రూపులను అభివృద్ధి చేశారు. గ్రామంలోని ప్రతిపేదకుటుంబానికిపక్కాఇళ్లనిర్మాణలు చేయించడం జరిగింది. కోన పంచాయితీలోని కాకుండా సహాయంఅర్థిచ్చివచ్చిన ప్రతి ఒక్కరికి కల్యాణాలకు, గుళ్ల నిర్మాణాలకు సహాయం చేయడంలో బరకం శ్రీనివాసులు రెడ్డి వారి భార్య బరకం శారదమ్మ వారి కుటుంబం అలుపెరగకుండా అహర్నిశలు పంచాయతీలోని నిరుపేద కుటుంబాలు సహాయం అర్థిచి వచ్చే వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి తగిన సహాయం చేస్తూ గత 40 ఏళ్లుగా పంచాయతీలోనిప్రజలమన్ననలు పొందుతున్నారు.

# శ్రీ మాతమ్మ తల్లి గుడి అభివృద్ధికి విరాళం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ తరపున లక్ష రూపాయల చెక్కును ముక్కా రూపానంద రెడ్డి అందజేశారు. వడ్డిపల్లి గ్రామ ఆధ్యాత్మిక వాతావరణానికి తోడ్పడుతున్న ముక్కా రూపానంద రెడ్డి సేవా కార్యక్రమం తోడ్పడుతుంది. ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ తరపున బొజ్జివారి పల్లి పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలోని శ్రీ మాతమ్మ తల్లి గుడి అభివృద్ధి కోసం లక్ష రూపాయలు గ్రామస్తులకు అందజేసిన ముక్కా రూపానంద రెడ్డి అందించారు.స్థానిక మండలం బొజ్జివారిపల్లి పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలో శ్రీ మాతమ్మ తల్లి గుడి అభివృద్ధి కోసం ముక్కా ఫౌండేషన్ తరపున గ్రామ ప్రజలకు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయలు చెక్కును అందచేశారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి గారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి గ్రామీణ ప్రాంతాల పురోభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషిచేస్తాము, ప్రజల అవసరాలను తీర్చడానికి అంకితభావంతో ముందుండి పనిచేస్తాము అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికనాయకులుపాల్గొని ముక్కా రూపానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# హత్య కేసులో ముద్దాయిను రిమాండ్ కు తరలింపు

**నందలూరు మేజర్‌న్యూస్:** రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ కుమార్ హెగ్డే ఆదేశాల మేరకు, రాజంపేట రూరల్ ఇన్స్పెక్టర్ బి.వి. రమణ ఆద్వర్యంలో శుక్రవారం నందలూరు సబ్-ఇన్స్పెక్టర్ వి. మల్లికార్జున రెడ్డి మరియు వారి సిబ్బంది 07.09.2025 వ తేదీన సాయంత్రం నందలూరు మండలం లేబాక మరాఠ పల్లికి చెందిన సింధే పద్మావతి భాయి వయస్సు( 50 ) చంపాలనే ఉద్దేశం తో మచ్చుకత్తి తో దాడిచేసి పారిపోయిన వాయకారి నరసింహులు వయస్సు (36) నందలూరు బస్ స్టాండ్ వద్ద అదుపులోకి తీసుకొని అతని నుండి మచ్చుకత్తి ని సీజ్ చేయడమైనది. అనంతపూర్ పట్టణానికి చెందిన నరసింహులుకి 13 సంవత్సరాల క్రితం పద్మావతి



భాయి కుతూరు మంజుల భాయితో వివాహం అయినది. వారికి ఒక కొడుకు మరియు కుతూరు శాంతము. అయితే నరసింహులు చెడు అల వాట్లకు భానిస అయ్యి భార్యను పిల్లలను పట్టించు కోకుండా వారిని హింసిస్తూ ఉండటం తో మంజుల భాయి భర్తకు దూరంగా తన ఇద్దరి పిల్లలని వల్ల అమ్మ పద్మావతి భాయి దగ్గర వుంచి బ్రతుకుదెరువు నిమిత్తం కువైట్‌కి వెళ్ళినది. అయితే భార్యాపిల్లలు దూరం కావడానికి అత్తే కారణమని పగ పెంచుకొని అతని జల్సాలకు డబ్బు ఇవ్వలేదనే కోపంతో పద్మావతి భాయి ని చంపాలని ప్లాన్ వేసుకొని 07.09.2025 సాయంత్రం 06.30 గంటలకు మచ్చుకత్తితో ఇంటి వద్ద వున్న పద్మావతి భాయి పై దాడిచేసిన ఘటన లో పద్మావతి భాయి కోడలు శ్యామల భాయి ఇచ్చిన ఫిర్యాదు పై నందలూరు పోలీస్ వారు క్రైమ్ నెంబర్ 102/2025 109 బి.ఎన్. ఎస్ . కింద కేసు నమోదు చేసి శుక్రవారం వాయకారి నరసింహులు ని అరెస్ట్ చేసి అతనిని రిమాండ్ నిమిత్తం నందలూరు కోర్టుకి పంపుకోవడం జరిగినది. అని తెలిపారు.

# మండలస్థాయి క్రీడా పోటీలు




**నందలూరు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు ఈ నెల 17, 18 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలలో 14 సంవత్సరాల లోపు బాలబాలికలు రెండు విభాగాలుగాను, 17 సంవత్సరాల లోపు బాలబాలికలు మరో రెండు విభాగాలుగాను ఈ పోటీలునిర్వహించనున్నారు.ఈమేరకు శుక్రవారం సాయంత్రం నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాయచోటి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారినాగయ్య,మండలవిద్యాశాఖఅధికారిఅనంతకృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, ఎస్.జి.ఎఫ్. మండల కోఆర్డినేటర్ గౌరీలు సమావేశమై చర్చించి, నిర్ణయించారు.కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, షటిల్, చెస్, యోగాలలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ గౌరీ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుస్మిత, సునీత, కలీముల్లా మగ్దూమి, జగన్, వెంకట మధులు పాల్గొన్నారు.

# మాదిగ పల్లెలు అభివృద్ధికి నోచుకోవా?

## ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య



**కెవిపల్లి మేజర్ న్యూస్:** ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు ఆదేశానుసారం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ నాయకత్వంలో అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం నూతన కాలువపంచాయతీ లో ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అమృత పూరి నాగేశ్వరయ్య అధ్యక్షతన మాదిగల సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య రాయలసీమ జోనల్ నాయకులు అమృతపురి శ్రీనివాసులు పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అక్కడ మాదిగపల్లికి రోడ్లు సరిగా లేవు ఉపాధి కల్పించడం లేదు, వీధిలైట్లు లేవు, కాలనీ చీకటిమయంలో ఉంది. గతంలో వెలుగు వివోగా పనిచేసిన ఉమా అనే ఆమె మమ్మల్ని మోసం చేసి తెలుగుదేశం ప్రభుత్వంలో పసుపు కుంకుమ కింద ఇచ్చిన 10000 రూపాయలను ఆమె తీసేసుకు నిందని, ఆ దళితుల దగ్గర సంతకాలు పెట్టించు కుని ఆమె డబ్బులు డ్రా చేసుకునేదని ప్రభుత్వం జెర్సీ ఆవులుమంజూరు చేస్తే ఆ డబ్బులు కూడా మా దగ్గర కట్టించుకుని రసీదులు ఇవ్వకుండా అప్పు చూపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు .వారికి ఎలాంటి లోన్ ఇప్పించకపోయినా లక్షల రూపాయలు బ్యాంకులో అప్పు చూపిస్తుందని వారు తెలిపారు. దీనిపై విచారణ జరపాలని ఎంపీడీవో గారిని కోరుతున్నాము. వీరికి ఎలాంటి భూములు గాని లేవు ఇల్లు కూడా శిధిల వ్యవస్థకు చేరుకున్నాయి చాలా దుర్భరమైన జీవితంలో వీరు ఉన్నారు వీరికి స్మశాన వాటిక కూడా లేదు అక్కడ వాటర్ ట్యాంక్ కూడా లీకేజ్ అవుతున్నది ట్యాంక్ ఉన్న దగ్గర ఇంటి మీద పడతాదని ఆ ఇంటి వారు భయపడుతున్నారు దీన్ని కూడా ఆర్డబ్ల్యూఎస్ పట్టించుకోవాలి నూతన కాలవ లోకులవ్యక్షత ఉందని అక్కడ కటింగ్లు కూడా చేయరని హెూటల్లో కూడా కూర్చుని టిఫిన్ తినే పరిస్థితి లేదని ఆవేదనవ్యక్తం చేశారు దీనిపై ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయని యెడల ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ పెద్దపల్లి శేఖర్ నాయకత్వంలో దోర్నాల పల్లి మాదిగ పల్లెను సందర్శించి వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు ఈనెలనిర్వహించేపౌరహక్కుల దినాన్ని దోరనోళ్ళ పల్లిమాదిగపల్లిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులుఅమృత్పరిమల్లికార్జున ఆ గ్రామ ప్రజలు ఆదినారాయణ హనుమంతు రెడ్డప్ప మహేష్ సిద్ధమ్మ దేవి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# పుల్లంపేట ఎంపీపీపై విచారణ

## ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు విచారణ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల ఎంపీపీ ముద్దా వెంకట సుబ్బారెడ్డి (బాబుల్ రెడ్డి) ఎన్నికైన సభ్యత్వంపై డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం విస్తృత విచారణ చేపట్టారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పుల్లంపేట ఎంపీపీ ఎన్నికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కి ఫిర్యాదుచేశారు.ఆఫిర్యాదుమేరకువిచారణశుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలోజరిగింది.ఎంపీపీనియామకంగురించిడిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం సంబంధితఅధికారులనుంచి వివరాలు సేకరించి, వివిధ పత్రాలను పరిశీలించారు.సమగ్ర విచారణ అనంతరం కలెక్టర్‌కి జడ్పీ సీఈఓకి సమర్పిస్తామనితెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.



# నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడులు సాధించాలి



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం, వత్తలూరు రంగంపల్లి గ్రామ పంచాయతీలలో నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఒక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ మాట్లాడుతూ, నానో యూరియాను వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. "రైతులు నానో యూరియాను అలవాటు చేసుకుంటే, పెట్టుబడి తగ్గుతుంది, అధిక దిగుబడులు లభిస్తాయి, శ్రమ తగ్గి వెసులుబాటు ఏర్పడుతుంది మరియు సమయం బచ్చవుతుంది" అని ఆయన తెలిపారు. సాధారణ యూరియా గుళికల కంటే నానో యూరియా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంపై పిచికారి చేయడం సాధ్యమవుతుందని, ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయని ఆయన భావించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులను ఆహ్వానిస్తూ, పిచికారి కోసం డ్రోన్ వంటి ఆధునిక పరికరాలను ఉపయోగించాలని సూచించారు. జీవన ఎరువులు (బయో-ఫర్టిలైజర్స్) అయిన ఆజోటోబాక్టర్, ఆజోస్పైరిలం వంటి వాటి వినియోగాన్ని ప్రోత్సహించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పంట మార్పిడి చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, "ఒకే రకమైన పంటను పండించడం వల్ల నేల సారాన్ని కోల్పోయి నిస్సారంగా మారుతుంది" అని హెచ్చరించారు. ప్రతి రైతు తన పొలంలో నేల సార పరీక్ష (సాయిల్ హెల్త్ కార్డ్) ఆధారంగా మాత్రమే ఎరువులను వాడాలని సలహా ఇవ్వడంతో పాటు, ఈ పద్ధతి వ్యవసాయ ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుతుందని వివరించారు. అంతేకాకుండా, ప్రతి రైతు తప్పనిసరిగా తమ పంటనునమోదుచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎడిఎ మణి, ఎంపీడీవో జయశ్రీ, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామరెవెన్యూఅధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అభ్యుదయ రైతు చంద్రశేఖర్ నాయుడు మరియు గ్రామానికిచెందినఅనేకమందిరైతులు పాల్గొన్నారు.



# ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి పోటీలలో ఇందిరమ్మ కాలనీ జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కలికిరి మేజర్న్యూస్:** కలికిరి మండలం పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాల(తెలుగు) మహల్ లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) మండల స్థాయి క్రీడా పోటీలలో ఇందిరమ్మ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రమేష్ రెడ్డి తెలిపారు. వివిధ విభాగాలలో ప్రదర్శించిన అద్భుత ప్రతిభతో పోటీలలో విశేషంగా రాణించి, తమ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని, కబడ్డీ, కోకో క్రీడలలో జూనియర్స్, సీనియర్స్ విభాగాలు రెండింటిలోనూ పాఠశాల బాలుర జట్లు విజేతలుగా నిలవడం



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, అదేవిధంగా వాలీబాల్ విభాగంలోనూ ప్రతిభ కనబరచిన జూనియర్స్ విభాగంలో నలుగురు బాలురు, సీనియర్స్ విభాగంలోనూనలుగురు బాలురు ఎంపికయ్యారని, ఎంపికైన ఆటగాళ్లు త్వరలో జరగనున్న మదనపల్లి డివిజన్ స్థాయి పోటీలలో తమ ప్రతిభను మరల నిరూపించుకోబోతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ఫిజికల్ డైరెక్టర్టి.రెడ్డి మోహన్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు. మా పాఠశాల విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రీడలలోనూ ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణంఅనిపిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మేము ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తుంటామని,ఈవిజయంమాపాఠశాల క్రీడాకారుల కృషి, శిక్షకుల సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితమేనని రాబోయే డివిజన్ స్థాయి పోటీలలోకూడామావిద్యార్థులు మరింత రాణిస్తారనివిశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# డా. ఐ. శ్రీవాణికి"ఉత్తమ అకడెమిషియన్ అవార్డు - 2025"

**రాజంపేట,మేజర్న్యూస్** : అన్నమాచార్య యూనివర్సిటీ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగంలోని రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఐ. శ్రీవాణికితన విశిష్టమైన పరిశోధనా కృషి మరియు ప్రతిష్ఠాత్మక పత్రికల్లో చేసిన ప్రచురణలకుగాను సైంటిఫిక్ ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ వారు ప్రదానం చేసిన ఉత్తమ అకడెమిషియన్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ సి. గంగిరెడ్డి మరియు వైస్ ఛైర్మన్ శ్రీ సి. యెల్లారెడ్డి గారు డా. శ్రీవాణి కి అభినందనలు తెలియజేస్తూ, "విశ్వవిద్యాలయానికి ఇలాంటి నిబద్ధత కలిగిన అధ్యాపకులు ఎంతో అవసరం. వారు విద్యార్థులకు మాత్రమే కాకుండా సహచర అధ్యాపకులకు కూడా ప్రేరణగా నిలుస్తారు" అని పేర్కొన్నారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ఈ. సాయిబాబా రెడ్డి , డా. శ్రీవాణి పరిశోధన రంగంలో చేసిన సేవలను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్నిశాస్త్రీయఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, హెచ్ఓడీ డా. ఎల్. ఓబులపతి ఇతర అధ్యాపకులు డా. శ్రీవాణిని అభినందించారు.ఈ అవార్డు డా. శ్రీవాణి యొక్క విద్యా ప్రతిభకు, పరిశోధన పట్ల ఆమె అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది



# బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు పరచండి

### అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు

**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం 2024 ఎన్నికల ముందు ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వెనకబడిన తరగతులైన బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలను వెంటనే అమలుపరచాలని అన్నమయ్య జిల్లా బీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరావు డిమాండ్ చేశారు .బీసీల 5 డిమాండ్లపై శుక్రవారం నాడు జాయింట్ కలెక్టర్ ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా జరిగినమీడియాసమావేశంలోఆయన మాట్లాడుతూ అనాదిగా ఆధిపత్యం పెత్తందారి సమాజంలో అణిచివేత పీడన దోపిడీలకు గురవుతూ అన్ని రంగాలలో వెనకబడి ఉన్న బీసీలకు ఎస్సీ ఎస్టీల వల్లనే ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారు. ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. అలాగే చట్టసభల్లో 33 శాతం స్థానిక సంస్థలు నామినేటెడ్ పదవులు నామినేషన్ వర్కులలో 34 శాతం రిజర్వేషన్లు అమలు పరుస్తామని మరో వాగ్దానం చేసి ఉన్నారు. వాస్తవానికి బీసీ సమాజం ఎస్సీ ,ఎస్టీలకు వలనే బిసి లా కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కోరారు. ఏప్రిల్ లో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిస్తున్న వేళ మూడు నెలల ముందే ఎన్నికల నిర్వహిస్తామని ఎలక్షన్ కమిషన్ అంటున్నారని, ఇంతవరకు రాష్ట్రంలో కులగనను సమగ్రంగా నిర్వహించకుండా స్థానిక ప్రదేశిక నియోజకవర్గం విభజన పూర్తి చేయకుండా బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఎలా నిర్వహిస్తారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు .ఏప్రిల్ తర్వాత ఆరు నెలల్లోపు కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు జరిపే వీలున్నందున ఈ లోపు రాష్ట్ర వ్యాప్తంగా కులగనన్న జరిపి ప్రదేశిక నియోజకవర్గం పూర్తి చేసి బీసీలకు వారి జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలుజరపాలన్నారు .రాజ్యాంగ న్యాయపర చిక్కులన్నిటిని అధిగమించి కూటమి ప్రభుత్వం తప్పక బీసీలకు జనాభా 34 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చేసి తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని ఆయన



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా దామాషా మేరకు బిసి సబ్ ప్లాన్ రూపొందించి ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ద్వారా సక్రమంగా నిధులు ఖర్చుయ్యేలా చూసి బీసీల సాధికారిక కృషి చేయాలని కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో మహాత్మ జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే శృతి వనాన్ని సదుపాయాలతోనే ప్రపంచంలోనే అద్భుత రీతిలో నిర్మాణం చేపట్టాలని విజ్ఞాపన చేశారు. విజ్ఞాపాలను రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే అమలు అయ్యే విధంగా చేయాలని కోరారు .ఈ సమావేశంలోజిల్లాఅధ్యక్షుడుఇడగొట్టు నాగేశ్వరరావు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాలగిరి అభివృద్ధి సంఘం పాలగిరి హబీబుల్లా రాయచోటి నియోజవర్గం అధ్యక్షుడు సంచుల ఖాదర్బాషా యువజన సంఘం జిల్లా నాయకుడు నాగార్జున జిల్లా తులసి నరసింహులు పాల్గొన్నారు.

# కలెక్టర్ శ్రీధర్ చామకూరి సేవలు మరువలేనివి

### బదిలీపై వెళుతున్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ను ఘనంగా సత్కరించిన టిడిపి నేతలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** అన్నమయ్య జిల్లాలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేసిన సేవలు మరువలేనివి అనిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడిరెడ్డి రాంప్రసాద్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, టిడిపి నాయకులు గంగిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మదనమోహన్ రెడ్డిలు కొనియాడారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చామకూరి శ్రీధర్ ని దుశ్శాలవతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ వర్తింపజేసేలా అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ జిల్లా వ్యాప్తంగా సుపరిపాలన అందించారన్నారు. ప్రతి చిరు ఉద్యోగం నుండి జిల్లా అధికారులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ పనిచేసిన నిస్వార్థమైన సేవలు అందించినప్పుడే అధికారికి తగిన గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు.

# ర్యాగింగ్,ఈవ్ టీజింగులకు విద్యార్థులు దూరంగా ఉండాలి

### - మదనపల్లి టూటౌన్ సీఐ కె.రాజారెడ్డి సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు మదనపల్లె సబ్-డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎస్.మహేంద్ర ఆధ్వర్యంలో మదనపల్లి టౌన్ నందు గల డిగ్రీ మరియు జూనియర్ కాలేజీల వద్ద ఈవ్ టీజింగ్ చేస్తున్నారని రాబడిన సమాచారము మేరకు మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.రాజారెడ్డి యస్.ఐ రహీముల్లా మరియు సిబ్బంది మదనపల్లె సబ్-డివిజన్ శక్తి టీం సిబ్బందితో మదనపల్లి టూ టౌన్ పి.యస్ పరిదిలోని కాలేజీల వద్ద ఆకస్మిక తనిఖీ చేసి,ఈవ్ టేజింగుకు పాల్పడుతున్న విద్యార్థులను మరియు మోటార్ సైకిళ్లను స్పీడుగా నడుపుతున్న విద్యార్థులను పట్టుకుని,పోలీస్ స్టేషనుకి తరలించి వారికి కౌన్సిలింగ్ చేసి,వారి తల్లితండ్రులను,పిలిపించి,సదరు విద్యార్థులనువారి తల్లితండ్రులను అప్పగించారు.తదుపరి ఇక మీదట ఈవ్ టేజింగ్ పాల్పడితేవిద్యార్థులపైకఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా కాలేజీల వద్ద ఈవ్ టేజింగ్ జరిగినట్లయితే వెంటనే సమాచారము ఇవ్వాలని కాలేజి యాజమన్యం,ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఓబులవారిపల్లెలో చంద్ర డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటర్స్ ప్రారంభోత్సవంలో ముక్కా వరలక్ష్మమ్మ



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి పట్టణంలో ఇసుక పాటి చంద్ర శేఖర్ ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన చంద్ర డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటర్స్ ను రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓబులవారిపల్లి ప్రాంతంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఏర్పాటు చేసిన ఈ డిజిటల్ ప్రింటింగ్ యూనిట్ స్థానిక వ్యాపారాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఆధునిక డిజిటల్ ఫ్లెక్స్ సదుపాయాలు లభించడం వల్ల వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీస్థాయిలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేత



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ వారి సహకారంతో పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు శుక్రవారం స్కాలర్షిప్స్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించడం ఒకటని గత కొద్ది సంవత్సరాలుగా ప్రతిభగల పేదవిద్యార్థులను గుర్తించి వారికి స్కాలర్షిప్ రూపంలో నగదును అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా నలుగురు పేద విద్యార్థులకు తేజ,ఆకాష్,కుమార్ ఈశ్వర్,లోకేష్ కుమార్ రాజులను గుర్తించి వారికి రూ. 30 వేలు నగదును స్కాలర్షిప్ రూపంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ జి.రామచంద్రా రెడ్డి,ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్,జోనల్ చైర్ పర్సన్ మోహన్ రెడ్డి,మనోజ్ కుమార్ రెడ్డి,యశ్వంత్,దేసు నందన్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# వై కోటలో విషజ్వరంతో చిన్నారి మృతి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని వై కోటలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఒక ప్రైవేట్ పాఠశాలలో 3వ తరగతి చదువుతోన్న 8 ఏళ్ల చందన విష జ్వరంతో బాధపడుతూ వాంతులు చేసుకుంది. ఈ క్రమంలోఆమెను కోడూరుకు తరలిస్తుండగా ఫిట్స్ రావడంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చిన్నారి పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించమని వైద్యులు సూచించారు. అయితే మార్గమధ్యంలో చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వై కోట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఎస్సీ ఎస్టీ నాయకులు మండల స్థాయి అధికారులకు సహకరించాలి

## పీలేరు ఎమ్మార్వో శివకుమార్

**పీలేరు, మేజర్‌న్యూస్:** పీలేరు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎస్సీఎస్టీసంఘనాయకులతోఎమ్మార్వో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్వో మాట్లాడుతూ పీలేరు మండలంలో ఎస్సీ ఎస్టీ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా తన వంతు పరిష్కారం చేస్తానని తెలిపారు. త్వరలో మండల విజిలెన్స్ అండ్ మనటరింగ్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్సీ ఎస్టీ ప్రజల అభివృద్ధికి దోహదపడతామని తెలిపారు. అదేవిధంగా మండలంలో స్మశాన వాటిక లేని పంచాయతీలను గుర్తించి వివరాలను తెలియజేయాలని సంఘ నాయకుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మేంబర్ పాల కుంట శ్రీనివాసులు, ఏపీజివైఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు గండికోట వెంకటేష్, సుధాకర్, మాలమహా నాడు రాష్ట్ర నాయకులు తుమ్మల ధరణి కుమార్,సుభాష్, జెట్టి మల్లికార్జున, మాల సంఘాల జేఏసీ నాయకులు నారాయణ, రామానుజులు, ఏపీ ఎమ్మార్పీఎస్ పురుషోత్తం,దళితసంఘనాయకులుగట్టప్ప, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యానాదుల స్మశాన వాటికను పరిశీలించి వీఆర్వో ఎల్లప్ప

**పీలేరు, మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం, దొడ్డుపల్లి పంచాయతీ, బలిజ పల్లె దగ్గర,బండ మీదపల్లె యానదిఇండ్లు, గ్రామంలో నివాసము ఉండు ఎస్టి కులానికి చెందిన ఒక వ్యక్తి చనిపోతే ఆ గ్రామానికి చెందిన ఎస్టీలు తరతరాలా నుంచి శవాలు వేస్తున్న స్మశాన వాటికలో వేయడానికి శవం తీసుకెళ్తే అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు ఇక్కడ శవాల పూడ్చడానికి వీలు లేదు ఇది మాకు పట్టాలయ్యాయి ఈ భూమి మాది అని వారిని బెదిరించి శవాలు వేయకుండా అడ్డుకోవడం జరిగింది . ఈ సంఘటనను యానాది ప్రజలు ఏపీ జి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, ఏపీజీవైఎస్ఎస్ గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఏపీజీవైఎస్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రిపాటి లోకేష్ కి యానాదికాలనీవాసులుతెలియజేయగా వీరు యానాది కాలనీ స్మశాన వాటిక పరిశీలించి సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులతో మాట్లాడుతామని తెలియజేశారు. వారి ఆదేశాల మేరకు ఏపీజీవైఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్



కుమార్, యానాది కాలనీ వాసులతో కలిసి పీలేరు మండల ఎమ్మార్వో ను విఆర్ఓ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కాలనీ బండమీద ఉందని వీరు తరతరాలుగా అదే స్మశాన వాటికలో శవాలు ఖననం చేస్తున్నారని, వీరికి కాలనీ ఇండ్లు కట్టుకోవడానికి కూడా జాగా లేదని బండమీద వేడి ఎండకు తట్టుకోలేక అవస్థలు పడుతునరాని వీరులో చాలామందికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేవని కాలనీ ఇండ్లు వచ్చినప్పుడు వీరికి బండమీద కాకుండా మైదాన ప్రాంతంలో జాగాలు చూపించాలని కోరడం జరిగింది. బండమీద యానాధ కాలనీని పరిశీలించి వారికి తగు న్యాయం చేయాలని అర్జీ ఇవ్వడం జరిగింది. దీనిపైన ఎమ్మార్వో స్పందిస్తూ త్వరలోనే కాలనీని పరిశీలించి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో ఆదేశాల మేరకు దొడ్డిపల్లి పంచాయతీకి సంబంధించి నటువంటి విఆర్ఓ ఎల్లప్ప బండమీద యానాది కాలనీని పరిశీలించడం జరిగింది. వీరు తరతరాలుగా వేసిన స్మశాన వాటిక పట్టా అయిందని అక్కడ వేయడానికి వీలు లేదని కావునా మీకు మరొక చోట స్మశాన వాటికను ఏర్పాటు చేస్తామని కాలనీ లో ఇండ్లు మంజూరైన తర్వాత మీకు మైదాన ప్రాంతంలో ఇల్లు కట్టుకోవడానికి అక్కడ ప్రభుత్వ భూమి ఉందని ఆ భూమిని ప్రపోజల్లో పెట్టి మీకు తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండమీద యానాది కాలనీ గ్రామస్తులు ఎం రామచంద్ర,పులి లక్ష్మయ్య, పులి నారాయణ, పులి సిద్ధమ్మ, పులి శివ,పులి చంద్రప్ప గడ్డంరాజమ్మ, పులి జయ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు ఆర్ఐగా బాధ్యతలు తీసుకున్న మురుగయ్య



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా ఎస్ మురుగయ్య శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇతను ఇదివరలో మదనపల్లి రెవిన్యూ కార్యాలయంలో జూనియర్ సహాయకునిగా పనిచేశారు. తరువాతబదిలీపై వాయల్పాడు జూనియర్ సహాయ కుడిగా పనిచేస్తూ పదోన్నతి పై పీలేరు ఆర్ఐగా వచ్చారు. ఆరు నెల లకు మునుపు ఇక్కడ ఆర్ఐగా పనిచేసిన చాణిక్య బదిలీపైవెళ్లారు. ఆరు నెలల పాటు సీనియర్ సహాయకులు వెంకటేశ్వరయ్య అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మురుగయ్య మాట్లాడుతూ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చేవారికి నా పరిధిలో ఉన్న పనులను ఎలాంటి జాప్యం లేకుండా ఇబ్బంది పెట్టకుండా సహకరిస్తానని ఆయన తెలిపారు.

# ఒంటిమిట్ట మండలంలో వేగంగా పారిశుద్ధ్యం పనులు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఏకశిలా నగరంలో శుక్రవారం నాడు ఒంటిమిట్ట టౌన్‌లో ఎంపీడీవో సుజాతమ్మ విజిట్ చేశారు. శానిటైజర్ పనులు మరియు డ్రై డే ఫ్రైడే. కోదండరామ కాలనీలో మెడికల్ క్యాంపు. చెంచు గారి పల్లిలో ఓవర్ ట్యాంక్ శుభ్రపరచుట పారిశుధ్యం పై ఎంపీడీవో సుజాతమ్మ పంచాయతీ కార్యదర్శి సుధాకర్లు ఉదయం 8 గంటలకే ఒంటిమిట్ట టౌన్ లో మొదటిగా హరిజనవాడలోను అరుంధతి వాడలను మరియు దిగ వీధిలోని మాడవీధులను దేవాలయం వీధిలోని గ్రీన్ అంబాసిడర్ చె శానిటైజర్. పనులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. సుజాతమ్మ మాట్లాడుతూ వర్షాలు రావడం వలన దోమలు ఎక్కువగా ఉన్నాయని ,వాటి వలన





ప్రజలకు ఎక్కువగా మలేరియా డెంగు వంటి వ్యాధులు శోకకుండా వ్యాధి నిరోధక శక్తిగా ఈ శానిటైజర్ పనిచేస్తుందని అందుకే ఒంటిమిట్ట టౌన్ మొత్తం శానిటైజర్ పనులు చేయించమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా టిడిపి కుటుంబం

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- టిడిపి కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ మంచి చేస్తుంది
- టిడిపి నమ్ముకున్న ప్రతి ఒక్కరికి నాయకత్వం భరోసా ఇస్తుంది
- కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల బీమా చెక్కును అందజేసిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కు టిడిపి నాయకత్వం అండగా ఉంటుందని, కార్యకర్తలను కాపాడుకోవడంలో వారు కుటుంబానికి అండగా ఉండడంలో దేశంలోనే తెలుగుదేశం పార్టీకి మంచి పేరు ఉందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట మండలం తాళ్లపాక గ్రామానికి చెందిన కొమ్మినేని ప్రసాద్ కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా చెక్కును రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం కార్యకర్తగా ప్రసాద్ ఎంతో గొప్పగా పని చేశారని,దురదృష్టవశాత్తుకార్యకర్తలను కోల్పోవడం బాధాకరమని, అందుకే పార్టీ కనీసం ఆ కుటుంబ సభ్యుల కైనా మంచి చేయాలనే ఉద్దేశంతో ప్రమాద బీమా ను ఏర్పాటు చేసి కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలుస్తుందని, కార్యకర్తలకు ప్రమాద బీమా పథకాన్ని పెట్టి వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడుకి, భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుల చూసుకుంటారు కాబట్టే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని గర్వంగా చెప్పుకోగలుగుతున్నామని ఆయన తెలియజేశారు.



# భవిష్యత్తుకు సన్నద్ధతపై మిట్స్ ఎంబిఏ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం

– హాజరైన స్టాండర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.జయరామ్



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు మీరు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్నారా అనే అంశంపై ఎం.బి.ఏ ఫ్రెషర్స్ కోసం శుక్రవారం స్ఫూర్తిదాయకమైన ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులో విధులు నిర్వహిస్తున్న బిజినెస్ స్టాండర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.జయరామ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డైనమిక్ మరియు అత్యంత పోటీతత్వ వ్యాపార వాతావరణంలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉండటం విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టే ఎం.బి.ఏ ఫ్రెషర్లకు,విద్యా అభ్యాసం నుండి వృత్తిపరమైన అమలుకు మారడానికి జ్ఞానం,అనుకూలత దూరదృష్టి కలయిక అవసరమన్నారు. ప్రతి బిసినెస్ గ్రాడ్యుయేట్ విద్యార్థికి నిర్వహణ భావనలలో సాంకేతిక నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా సాంకేతికపురోగతులు,ప్రపంచ మార్కెట్ మార్పులు మరియు అభివృద్ధి చెందుతున్న సంస్థాగత అవసరాలను స్వీకరించే చురుకుదనాన్ని కూడా కలిగి ఉండాలని,కృత్రిమ మేధస్సు పెరుగుదల, డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం,స్థిరత్వ పద్ధతులు మరియు డిజిటల్ పరివర్తన ఆధునిక కార్యాలయాల్లో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ప్రతి విద్యార్థి సంక్లిష్ట పరిస్థితులను విశ్లేషించి వినూత్న పరిష్కారాలను అందించే సామర్థ్యం కలిగి ఉండాలని,వ్యాపారానికి సంబంధించిన డిజిటల్ సాధనాలు,విశ్లేషణలు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో ప్రావీణ్యం ఎంతో అవసరమని ఆయన అన్నారు.పరిశ్రమ నాయ కులు తరచుగా యజమానులు విద్యాపరంగా అర్హత కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమకు సిద్ధంగా ఉన్న,భవిష్యత్తును చూసే దృష్టితో ఉన్న గ్రాడ్యుయేట్‌లను కోరుకుంటారని కాబట్టి భవిష్యత్తుకోసంవారిసంసిద్ధతను పదునుపెట్టడానికి ఇంటర్న్‌షిప్‌లు,లైవ్ ప్రాజెక్ట్‌లు, సర్టిఫికేషన్‌లు, నెట్‌వర్కింగ్ మరియు నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడంపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ భానుశ్రీ రెడ్డి,డాక్టర్ గీత దేవి,కో-ఆర్డినేటర్ జ్ఞాన ప్రసూన,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# యువత సేవాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

– ప్రముఖ హాస్యనటుడు అలీ పిలుపు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్** : యువత సేవా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ప్రముఖ హాస్యనటుడు ఆలీ అన్నారు.పీలేరు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకులు శుక్రవారం హైదరాబాదులో హాస్యనటుడు ఆలీని వారి స్వగృహంలో కలిశారు.ఈ సందర్భంగా నటుడు ఆలీ మైనారిటీ నాయకులతో మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సేవా కార్యక్రమాల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని పెంపొందించాలని,సేవా కార్యక్రమాలు సమాజంలోని అనేక సమస్యలను పరిష్కరిస్తా యన్నారు. ముఖ్యంగా అనాథలు,దివ్యాంగులు,వితంతువుల సంక్షేమానికి సేవా కార్యక్రమాల ద్వారా ఆపన్నహస్తం అందించాలన్నారు.సేవా కార్యక్రమాలతో గ్రామాల్లో సద్భావన,ఐక్యత,ప్రశాంతత అలవడుతాయన్నారు.నటుడు ఆలీని కలిసిన వారిలో పీలేరు సర్పంచ్ డాక్టర్ ఎస్.హబీబ్ బాషా,రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,కేంద్ర ఉక్కు కార్పొరేషన్ మాజీ సభ్యుడు కల్లూరు అలీ,నాయకులు పీలేరు ఆబీద్,రియాజ్,కలకడ కాలేషా పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి ప్రజలకు ఓ వరం

- ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా నిలబడుతుంది
- రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్
- సీఎం సహాయనిధి చెక్కులు అందించి పరామర్శించిన ముక్కా వరలక్ష్మి



**చిట్వేల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,రైల్వే కోడూరు, నియోజకవర్గం చిట్వేల్ ,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు శుక్రవారం ,సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. సీఎం రాచపల్లి ,గ్రామానికి చెందిన గుండ్రాటి శంకరయ్యకు, రూ. 47,900, తిమ్మయ్యగారిపల్లి, గ్రామానికి చెందిన గేదిపాటి వెంకటయ్యకు, రూ. 1,05,452, పోలోపల్లి గ్రామానికి చెందిన ముప్పాల కాశమ్మకు ,రూ. 20,524, ఎం.గొల్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మిరెడ్డి శంకరమ్మకు, రూ. 43,914, కొత్తపల్లి గ్రామానికి చెందిన నైనాల సువాసినికి రూ. 75,000, కె.కందులవారిపల్లి గ్రామానికి చెందిన ఏదోటి రాజేశ్వరమ్మకు, రూ. 60,918, తుమ్మకొండకు చెందిన ఎరకటి సుబ్బరాయుడుకు, రూ. 1,82,521, నాగవరం గ్రామానికి చెందిన మూలస్థానం అమరావతికి, రూ. 90,216 ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, భార్య వరలక్ష్మి, మండలనాయకులతో కలిసి,అందజేశారు. మొత్తం రూ. 6,26,445సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు చేరాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్క వరలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని చెక్కులు లబ్ధిదారుల చేతికి అందజేశారు. ఆయా గ్రామాల్లో బాధ్యతలను ప్రత్యేకంగా ముక్క వరలక్ష్మి, పరామర్శించి ఆ కుటుంబాలకు మేమున్నామని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు సీఎం సహాయ నిధి ద్వారా ఐదు మండలాల్లో వారి ఇంటికి వెళ్లి చెక్కులను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి నాయకత్వంలో ప్రజలు అభివృద్ధిబాటలో నడుస్తున్నారని ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పథకాలను పెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిగా దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఉప ముఖ్యమంత్రి వారి నాయకత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పల్లెలకు వెళితే వారి కళ్ళల్లో ఆనందం చూశామన్నారు. ఈ కార్యక్ర మంలోటిడిపి నాయకులు రాజు కుంట సర్పంచ గుత్తి నరసింహా, జనసేన నాయకులు మాదాసునరసింహ,ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, మన్నూరు సత్యనారాయణ నాయుడు, మద్దూరి మన్మధ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మహేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్తుపాకుల పెంచలయ్య,



జనసేన మైనార్టీ నాయకులుషేక్ రియాజ్, కాటూరి నరసింహనాయుడు, మాజీ సర్పంచపురం రమణయ్య, పెద్దం, సాయి, యానాది రాజు, దాది చంద్ర, సుధాకర్, ఎన్నార్ లోక్నాథ్, కొనిశెట్టి చక్రి, వెంకట్ సుబ్బయ్య, మాదినేని రాజా, పవన్ రాజు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని అభినందించారు. ముఖ్యంగా కష్టకాలంలో సీఎం సహాయనిధి ద్వారా అందించిన మద్దతు తమ కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగించిందని లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ 2025కి ఎంపిక అయిన బిసి గురుకుల పాఠశాల విద్యార్థిని



**నందలూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా స్థాయిలో గురువారం రాయచోటిలో జరిగినటు వంటి కళా ఉత్సవ్ 2025 పోటీలలో నందలూరు నందు గల మహాత్మ జ్యోతి భాపులే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులపాఠశాల,నందలూరువిద్యార్థినిఅయినటువంటి హాసిని సోలో క్లాసికల్ నృత్య విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా జిల్లా స్థాయిలో నృత్యవిభాగంలోదక్షణ్యకిద్వితీయబహుమతిరాగా, పాటల పోటీలలో హర్షితకు కూడాద్వితీయబహుమతివచ్చిందని అన్నారు. విద్యార్థినులకు గొప్ప గా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు భ్రమరాంభ కి మరియు హాసినికి పాఠశాలసిబ్బంది,తల్లిదండ్రులు మరియు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

# నందలూరుకి పూర్వ వైభవం కోసం సహకరించండి

రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి

**నందలూరు మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయ్ నాథ్ కోట్ల ని, అలాగే దక్షణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎ . శ్రీధర్ ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ సూచనల మేరకు నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి కలిసి కన్యాకుమారి పూణే జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు 16381- 16382నిలుపుదల కు సహకరించి న్నందుకు నందలూరు ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలుపడం జరిగినది . అలాగే హరిప్రియ ట్రైన్ తిరిగి నందలూరు లో ఆపాలని కోరడం జరిగినది వెనువెంటనే రైల్వే ఉన్నత అధికారులు స్పందించి హరి ప్రియ ట్రైన్ స్టాపింగ్ కంటిన్యూ నుండి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది, మరియు నందలూరులో చాలా వరకు విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అలాగే సీనియర్ సిటిజన్స్ మెరుగైన హాస్పిటల్ కోసం అలాగే రైల్వే రిటైర్డ్ ఉద్యోగస్తులు పలు కారణాలుగా తిరుపతి లేక హైదరాబాద్ కు వెళ్ళవలసి వస్తుందని మీరు ప్రజా అవసరాలను దృష్టిలో నందలూరు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, అందు కొరకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ (12797-12798) స్టాపేజ్ ఇవ్వ వలసినదిగా కోరడం జరిగినది.దానికిరైల్వేఉన్నతఅధికారులు సానుకూలం గా స్పందించడం జరిగినది. నందలూరు లో ట్రైన్స్‌కు వాటరింగ్ పాయింట్ ను ఇవ్వ వలసి



నదిగా క్రూ బుకింగ్ లాబీ ,ఇంజనీరింగ్ , ఎలక్ట్రికల్ , హెల్త్ డిపార్ట్ మెంట్ లను అభివృధి చేయవలసినదిగా కోరడం జరిగిందని మురళి తెలిపారు .ఈ విషయాలకు దక్షణ మధ్య రైల్వే అధికారులుసానుకూలంగాస్పందించి ఈ విషయాలుమా పై అధికారులతో మాట్లాడి మీ మండలానికి మద్దతు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఈనెల 24న విజయవాడలో బీఎస్పీ ఆధ్వర్యంలో దళిత రణభేరి

– కరపత్రాలను ఆవిష్కరించిన ఆ పార్టీ నాయకులు

**మదనపల్లె మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుబందెలగౌతమ్‌కుమార్‌ఆదేశాల మేరకు మదనపల్లి నియో జకవర్గం బిఎస్పికార్యాలయంలోఅన్నమయ్యజిల్లాఇన్చార్జ్ మిద్దేపల్లి బాలాజీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా విజయవాడ గాంధీనగర్ ధర్నాచౌక్ వద్ద ఈ నెల 24న జరగబోవు దళిత రణభేరి కరపత్రాలనుఆవిష్కరించారు.ఈసందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలు,పాలకులు మారుతున్నా దళితులపై దాడులు హత్యలు, అత్యాచారాలు మాత్రం ఆగడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడులకు వ్యతిరేకంగాబీఎస్పీరాష్ట్ర అధినాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దళిత రణబేరి కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గం నుండి బీఎస్పీ నాయ కులు,అంబేడ్కర్ వారసులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రమణ,మహేష్, ప్రశాంత్, ప్రసాద్,శ్రీనాథ్,శశి,నాని బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిఎల్‌పిఓ చొరవతో చెత్తను తొలగించిన యంత్రం

▪ ఇప్పటికీ వెలగని వీధి దీపాలు అందని త్రాగునీరు ▪ నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన




**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మూడు సంవత్సరాలు నుండి పేరుకుపోయిన చెత్త ఎట్టకేలకు పై అధికారుల చొరవతో యంత్రాలతో పేరుకు పోయిన చెత్తను తీశారు. అక్కడ అధికారి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆ ప్రాంత ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. అది ఎక్కడో కాదు చిట్వేలి పట్టణం ఆనుకొని ఉన్న కేఎస్ అగ్రహారం, అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ సర్కిల్ వద్ద గత ఐదు సంవత్సరాల నుండి చెత్త కానీ తీసిన దాఖలాలు కనపడలేదని పన్ను మాత్రం వసూలు చేస్తున్నారని ఆ ప్రాంత ప్రజల వేదన నేటి దినపత్రిక సూర్యా దృష్టికి తీసుకు వచ్చారు. పలుమార్లు కథనం ప్రచురించడంతో వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలన్న ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు రాతలతోనే సాధ్య మైందని ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు రాజంపేట డివిఎల్‌పిఓ చొరవ చూప డంతో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు యంత్రాలను పెట్టి తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారానికి ఒక్కసారైనా చెత్త తొలగిస్తే ఇంతటి దుస్థితి ఉండదని ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు అంటున్నారు. ఇప్పటికీ అంబేద్కర్ సాక్షిగా త్రాగునీరు, వీధి దీపాలు వెలగడం లేదని వీటిపై చొరవ చూపాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఈ గ్రామపంచాయతీ అధికారి పన్నులు వసూలు చేస్తాడే తప్ప ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం లేదన్నది ఆ ప్రాం తంలో నివసిస్తున్న ప్రజల ఆవేదన. పుష్కలంగా బోరు వేసిన చోట నీరు ఉన్న మోటారు కరెంటు అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని మాదిరిగా అక్కడ తయారైంది. ఆ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ఆ అధికారి చేతివాడడానికి సై అన దంపనిచేయడానికినైతే అనడంఅతనికి అలవా టుగా మారిందని ఆ ప్రాంత ప్రజలు వాపోతు న్నారు. ఇకనైనాఉన్నతస్థాయి అధికారులు త్రాగు నీరు, వీధి దీపాలు చెత్తను కనీసం వారానికి ఒక్క సారితొలగించేవిధంగా ఏర్పాటు చేయాలని ఉన్నత స్థాయి అధికారులను ఆ ప్రాంత ప్రజలు వేడుకుం టున్నారు. రాబోవు వర్షాకాలం ఇలా ఉంటే దోమల ఉత్పత్తిపెరిగిఆప్రాంతంలోనిప్రజలకు విషద్వ రాలు సోకిప్రమాదం ఉందని వైప్రాంతులవు తున్నారు.




**చెత్తను తొలగించాం వీధి దీపాలు త్రాగునీరు ఏర్పాటు చేస్తాం : రాజంపేట డిఎల్‌పిఓ మస్తాన్ వలి**

పూర్తిస్థాయిలో గ్రామపంచాయతీలో శుభ్రత పరిశు భ్రతపైచెత్త సేకరణ వీధి దీపాలు త్రాగునీరు వంటి వాటిపైప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఇలాంటి సమస్య పునరావతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచా యతీలో అంబేద్కర్ సర్కిల్ వద్ద గాని ఎలాంటి సమస్య ఉన్న మాదృష్టికితీసుకురావాలనితగిన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# కళా ఉత్సవ్‌లో విరిసిన కళ

▪ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ▪ ఉల్లాసంగా ఉత్సాహంగా ▪ ముగిసిన కళాఉత్సవ్ 2025 పోటీలు







**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** పాఠాలుచదువుతూబిజీగాఉండే విద్యార్థులు తమ లోని ప్రతిభను బయటకు తీశారు. వివిధ సాం స్కృతిక పోటీల్లో సత్తాచాటి శభాష్ అనిపించు కున్నారు. రాయచోటి లోని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో రెండు రోజులపాటు నిర్వహించిన ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లాస్థాయి కళా ఉత్సవ్ – 2025 పోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగి శుక్రవారం నాడుముగిసాయి. ఆరు కళారూ పాలలో 12 అంశాలకు సంబంధించి వ్యక్తిగత, బృందాలకు నిర్వహించిన ఈ పోటీలలో 47 పాఠశాలలకు సంబంధించి 146 మంది విద్యార్థిని విద్యార్థులు పోటాపోటీగా ఆద్యంతం ఉత్సాహంగా పాల్గొన్నారనిఈసందర్భంగా జిల్లా విద్యాశా ఖాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విజేతలు వీరే...




గాత్ర సంగీతం వ్యక్తిగత విభాగంలో నాజియా తబస్సుం ( ప్రభుత్వ బ్లైండ్ పాఠశాల, కడప), బృంద విభాగంలో హాసిని, హర్షిత, హిమబిందు (నందలూరు),వాద్య సంగీతం వ్యక్తిగత విభాగంలో ఎస్ మొహమ్మద్ సల్మాన్(ప్రభుత్వ బ్లైండ్ పాఠశాల, కడప), బృంద విభాగంలో జీవన్ కుమార్, సందీప్ రెడ్డి, భావన కుమార్,హరి ప్రసాద్( ఏపీ మోడల్ స్కూల్, రాయచోటి), నృత్యం వ్యక్తిగత విభాగంలో ఎస్ హాసిని,( నందలూరు), బృంద విభాగంలో గౌతమి, గంధర్విక, నాగ నిషిత, నందిని( జిల్లా పరిషత్ హైస్కూల్ కె. రామాపురం, రాయచోటి మండలం), నాటకం విభాగంలో భాను ప్రసాద్, భాను ప్రకాష్, రామ్ గణేష్ రెడ్డి, పృధ్వి రాజు( ఏపీ మోడల్ స్కూల్, రాయచోటి),దృశ్యకళల వ్యక్తిగత విభాగం చిత్రలేఖనంలో ఎస్ మహమ్మద్ జయిద్ ( ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డైట్ ,రాయచోటి) శిల్పకళలో యశ్వంత్ రెడ్డి( ఏపీ మోడల్ స్కూల్, సంబేపల్లి) బొమ్మల తయారీలో వీర అశ్విని( ఏపీ మోడల్ స్కూల్ , రాయచోటి), సాంప్రదాయ కథ చెప్పడం (బుర్రకథ) నందు సమీరా, పూజ( ఏపీ మోడల్ స్కూల్, రాయచోటి) లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విజేతలకు డీఈవో జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అంద జేశారు. ఈ కార్యక్రమ న్యాయ నిర్ణేతలుగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం పొందిన ప్రముఖ రచయిత డాక్టర్ వేంపల్లి గంగాధర్, నాట్య కళాకారుడు స్వతంత్ర బాబు, సంగీతం ఉపాధ్యాయులు నాగభూషణం వ్యవహరించారు. జిల్లాస్థాయి విజేతలగా ఎంపికైన వారు అక్టోబర్ 24, 25 తేదీలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొంటారని కళ ఉత్సవ్ జిల్లా నోడల్అధికారి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, డిసిఇబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, డైట్ అధ్యాపకులు, చాత్రోపాధ్యా యులు, జిల్లాలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన గైడ్ టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# అమ్మలగన్న అమ్మ భద్రకాళి అమ్మకు ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి,ఆలయంలో శుక్రవా రం, అమ్మవారికి విశేష పూజ లు నిర్వహించారు. చూడ ముచ్చటగా ఆ తల్లి చూపు మాపై ఉంటే చాలని తెల్లవా రుజామున నుండే అమ్మవారి అభిషేకంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భద్రకాళి ఆలయంలో విశేష పూజలు జరుగుతుండడంతో ఇక్కడ ప్రజలే కాక సుదూర ప్రాంతాల నుండి కూడా ఈ ఆలయానికి చేరుకొని అమ్మవారి సేవలో ధరిస్తున్నారు. ప్రత్యేక కుంకు మార్చన ప్రత్యేక అలంకారంలో అమ్మవారి దర్శనం పూర్వజన్మ ఫలమని భక్తులు భద్రకాళీ మాతను ఆరాధించారు. ఆలయ ప్రధాన అర్చకులు చూడముచ్చటగా అమ్మవారిని అలంకరించి తోమాల మాలలు అమ్మవారికి చూడముచ్చటగా అలంకరణ జరిగింది అనంతరం మహా మంగళహారతి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని నిర్వచించారు.

# రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్‌ను ఘనంగా సన్మానించిన దూదేకుల జిల్లా సంఘం నాయకులు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండలం మాధవరం1 గ్రామ పంచాయతీ లోకడప జిల్లా నూర్ బాష అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా ఎన్నికైనందుకు డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారిని ఈరోజు వారి స్వగృహంలో శాలువా కప్పి మహారాజా టోపీ పెట్టి పూలమాలతో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా దూదేకుల సంఘం సభ్యులు మాట్లాడుతూ సౌమ్యుడు కష్టపడే తత్వం కలవాడు పార్టీ లో అంకితభావంతో పనిచేసే పార్టీ వీర విధేయుడు రాష్ట్ర డైరెక్టర్ గా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు డాక్టర్ వీరభద్రుడు గారిని కొనియాడారు. సంఘం డెవలప్మెంట్ కోసం గవర్నమెంట్ ప్రకటించిన నిధులను సద్వినియోగం చేసి దూదేకుల సామాజిక వర్గం సంఘంలో ఉన్నత స్థానంలోకి తీసుకుపోయే విధంగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ నాకు ఇంత గొప్ప పదవిని అందించిన ముఖ్యమంత్రికి నియోజకవర్గ ఇన్చార్జికి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ తనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన దూదేకుల జిల్లా నియోజకవర్గ సంఘాల వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా నూర్ బాష అసోసియేషన్ గౌరవ సలహాదారులు ఆయిల్ మిల్ ఓబులేసు, కడప జిల్లా అధ్యక్షులు కాదరయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్ ఇమాములు, ప్రధాన కార్యదర్శి మస్తాన్ సార్, రిటైర్డ్ ప్రిన్సిపల్ కోశాధికారి అజ్మతుల్లా, ఉపాధ్యక్షులు మస్తాన్, కోనరాజుపల్లి మాజీ సర్పంచ్ బాషా, కడప బుజ్జయ్య, లోకల్ దూదేకుల నాయకులు సిలర్ సాబ్,రసూల్ సాబ్,లాల్ పీర్, పేట మస్తాన్, అయ్యన్న సాబ్, బషీర్, చౌడయ్య, తదితరులు పాల్గొన్నారు



# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం

– ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఆధిక దిగుబడులు – పోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంపైన,వారు అవలంభిస్తున్న పద్ధతులను తంబళ్లపల్లి రైతులకు అవగాహన కల్పించడం కోసం పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు దగ్గర కల్లూరు గ్రామాన్ని సందర్శనకు తీసుకువెళ్లడం జరిగిందని శుక్రవారం పోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ తెలిపారు.ఇందులో భాగంగా గుండ్లపల్లి,చెట్లవారిపల్లి,పాపిరెడ్డిగారిపల్లి నుంచి సుమారు 40 మంది రైతులు కల్లూరు గ్రామానికి చేరుకుని వారు అవలంబిస్తున్న పద్ధతులను నేరుగా క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకోవడం జరిగింది.సిఎస్ఆర్ సంస్థ సహకారంతో చేపట్టిన పకృతి వ్యవసాయ విధానాలను సమగ్రంగా రైతులు తెలుసుకున్నారని లలితమ్మ వివరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా బస్సులో రైతులు,సంస్థ సిబ్బందితో కలసి వెళ్ళడం జరిగిందన్నారు.వారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు,మెళుకువలు,రైతులు ఉపయోగిస్తున్న ఎరువుల పద్ధతులు,తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం గడిస్తున్న విధానానికి ఇక్కడి రైతులను




ఆకట్టుకోవడం జరిగిందని వివరించారు.ఈ విధానంలో వ్యవసాయ ఉత్పత్తుల వలన వినియోగ దారులకు,బావి తరాలకు ఆరోగ్యానికి దోహదం చేస్తుందన్నారు.ఈ నేపథ్యంలో రైతులు యాంత్రిక వ్యవసాయం స్థానంలో పకృతి వ్యవసాయ పద్ధతులను చేపట్టి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని కోరారు.ముఖ్యంగా గుండ్లపల్లి రైతులంతా రాబోవు రోజుల్లో తాము కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల అవలంభించి వ్యవసాయం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారని లలితమ్మ స్పష్టం చేశారు.తక్కువ పెట్టుబడితో ఎలా వ్యవసాయం చేయవచ్చో గుర్తించారని ఇది శుభపరిణామమన్నారు.ప్రస్తుతం వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు తగ్గి,దిగుబడి పెరిగి అధిక ఆదాయం గడించవచ్చునని సూచించారు.నేడు రైతులు అధికంగా పురుగుమందులు,ఎరువులు వినియోగిస్తు,పెట్టుబడులుపెరిగి,దిగుబడులు తగ్గి, అప్పులు ఊబిలో రైతులు చిక్కుకుని అల్లాడు తున్నారని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం మంచి సువర్ణ అవకాశమ న్నారు. రైతులకుకల్లూరుపర్యటనతో ప్రకృతి వ్యవ సాయం ఎలా చేయవచ్చునో రైతులు గుర్తించడం పట్ల వారిలో మార్పు వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ సహ కారంతో పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ పర్యటన కొనసాగింది.ఈ పర్యటన చాలా సంతోషంగా ముగిసిందని కల్లూరు వ్యసాయ పద్ధతులను తాము కూడ అవలంబించి వ్యవసాయం చేస్తామని గుండ్లపల్లి రైతులుతెలిపారు.ఈకార్యక్రమంలో రైతులతోపాటు సిఎస్ఏసంస్థ డైరెక్టర్ ఆది నారా యణ, అభిషేక్, పవన్‌కుమార్,పోర్డ్‌సిబ్బంది పీవీ రమణ,సంపూర్ణ, హేమంత్,అనిత, నరసింహులు పాల్గొన్నారు.

# నేడే జాతీయ లోక్ అదాలత్ ఇంచార్జ్ 11వ అదనపు జిల్లా జడ్జి సూర్యనారాయణ మూర్తి

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు కోర్టు ఆవరణములో రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జడ్జిసూర్యనారాయణ మూర్తి శుక్రవారం తెలియజేశారు. రాష్ట్ర హైకోర్టు మరియు చిత్తూరు జిల్లా కోర్టు ఆదేశాల మేరకు రెండు బెంచ్ లను నిర్వహించడం జరిగినది మొదటి బెంచ్ లో శ్రీమతి ఆర్. శ్రీలత, ఏడవ అదనపు జిల్లా జడ్జి మదనపల్లి వారిని నియమించడం జరిగినది. మొదటి బెంచ్ లో మోటర్ వాహన కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, బిఎస్ఎన్ఎల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఈ బెంచ్ లు నిర్వహించడం జరుగుతుంది. రెండవ బెంచులు శ్రీ జియావుద్దీన్ షేక్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, పీలేరు. రెండవ దించులు క్రిమినల్ కేసులు సివిల్ కేసులు కుటుంబ తగాదాల కేసులు యాక్ట్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మొదలైన కేసులు ఈ బెంచ్ లో నిర్వహించడం జరుగుతుంది. న్యాయవాదులు,పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్ కక్షిదారులు అందరూ సహకరించాలని తెలియజేశారు. కక్షిదారులు కోర్టుకి వచ్చేటప్పుడు ఆధార్ గ్రూపు పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకొని రావాల్సిందిగా తెలియచేశారు.

# లోకకళ్యాణార్థం భక్తిశ్రద్ధలతో శ్రీచక్ర నవావరణ పూజ

– హాజరైన శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి – స్వామివారి ఆశీస్సులు తీసుకున్న సుకుమార్ బాబు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** దేశ,రాష్ట్ర, పట్టణ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో లోక కళ్యాణార్థం శుక్రవారం పుంగనూరు పట్టణం,నగిరి వీధి,శ్రీమాణిక్య వరదరాజ స్వామి ఆలయం సమీపంలో గల వీబీఎస్ కళ్యాణ మండపం నందు సనాతన ధర్మ హిందూ బంధువుల ఆధ్వర్యంలో శ్రీచక్ర నవావరణ పూజ నిర్వహించారు.ఈ పూజకు శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి హాజరయ్యారు.ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,విశ్రాంత డిఎస్పి



సుకుమార్ బాబు స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటలకు శోభాయాత్ర అత్యంత వైభవంగా సాంప్రదాయరీతిలో వేదపారాయణము, మహిళల లలితాపారాయణ ములు, మేళతాళాలతో సనాతన ధర్మ హైందవ భక్తులు అందరూ కలసి వైభవముగా నిర్వహించడం జరిగిందని,తద్వారా హిందువుల ఐక్యతను చాటడం జరిగిందన్నారు.అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు స్వామివారిచే భక్తిశ్రద్ధల తో నిర్వహించిన శ్రీచక్ర నవావరణ పూజలో సాంప్రదాయ పద్ధతిలో హిందువులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది,తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగిందన్నారు.ఇంతటిగొప్ప కార్యక్రమం పుంగనూరు పట్టణంలో నిర్వహించడం ద్వారా ప్రజల తంతా మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# సిపిఐ నాయకుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

– సీపీఐ తంబళ్లపల్లి నియోజకవర్గపు సమితి డిమాండ్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పుల్లంపేట మండల కార్యదర్శి సెల్వ కుమారుపైన అతని ఇంటిపైన దాడి చేసి ఆస్తులను ధ్వంసం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ తంబళ్లపల్లి నియోజకవర్గ కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి, మండల కార్యదర్శి జి.రఘునాథ్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా,పుల్లంపేట మండలం,దలవాయిపల్లి గ్రామపంచాయతీలోని కేతరాజు పల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 205,206లో 45 ఎకరాల ప్రభుత్వ భూమిని,దళాయిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు మల్లు రాజారెడ్డి,పి.వెంకటసుబ్బయ్య,ఎం.వెంకట్ రెడ్డి తదితరులు ఆక్రమిస్తున్నారని,సెప్టెంబర్ 9వ తేదీన పుల్లంపేట మండల తహసిల్దారుకి ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నదని సిపిఐ మండల నాయకత్వాన విన్నవించడం జరిగిందని,అది తెలుసుకున్న సదరు భూ కబ్జాదారులు పదవ తేదీ రాత్రి 9 గంటలకు సిపిఐమండలకార్యదర్శి రాజబోయిన సెల్వకుమారుకు ఫోన్ చేసి పిలిపించి అత్యంత దారుణంగా, నీచంగా బెదిరించడం జరిగిందన్నారు.దానితో సరిపెట్టుకోకుండా 11వ తేదీ అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో సెల్వకుమార్ నిండు గర్భిణీ అయిన అతని భార్య బిందుప్రియతో కలిసి ఆరుబయట నిద్రిస్తుండగా,కట్టే సాయి కుమార్ రెడ్డితోపాటు మరో పదిమంది కలిసి సెల్వకుమార్ అతనిభార్యపైనదాడి చేయడం జరిగిందని, దాడితో భయభ్రాంతులకుగురైఇంట్లోకివెళ్లి తలుపు గడిబెట్టుకొని ఉండగా తలుపును పదేపదే తన్ని, బయట అతని జీవనోపాధి కోసం ఉన్నటువంటి కారు,ఆటోస్కూటీ,టీవీఎస్ఎక్సెల్,ఎయిర్ కూలర్లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురవుతున్నాయని అధికారులకు





ఫిర్యాదు చేస్తే ఇలా బరితెగించి వ్యక్తిగత దాడులకు దిగడం ఎంతవరకు సమంజసమో తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పాలని,దీన్ని బట్టి చూస్తే వీరికి కూటమి ప్రభుత్వ పెద్దల సహాయ,సహకారాలు పుష్కలంగా ఉన్నాయని అర్థమవుతోందన్నారు.ఈ దాడి వెనకల ఎంతటి వారున్నా వెంటనే అరెస్టు చేయాలని లేకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఛలో పుల్లంపేట కార్యక్రమానికి పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రాష్ట్ర డైరెక్టర్ ను సన్మానించిన టిడిపి నాయకులు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం బొగిడివారిపల్లె గ్రామపంచాయతీ టిడిపి నాయకులు బూత్ కన్వీనర్ బొగ్గడి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మాధవరం నివాసి డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారిని శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి ఘనంగా సన్మానించారు. బొగ్గడి వారి పల్లి పంచాయతీ టిడిపి సభ్యుల తరపున వీరభద్రుడుకి శుభాకాంక్షలు తెలిపి, వారు ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని పార్టీకి ప్రజలకు మరి ఎంతో సేవను అందించాలనిమనస్ఫూర్తిగాకోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బొగ్గడివారిపల్లి బూతు కో కన్వీనర్ విజయభాస్కర్ రెడ్డి, టిడిపి గ్రామ కమిటీ నెంబర్ జిసి ఓబుల్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, బిసి సీనియర్ నాయకుడుగాలిసుబ్రమణ్యం,టిడిపికేఎస్ఎస్‌నెంబర్స్‌గజ్జల రామ, పెంచలయ్య, సొట్ట వెంకటయ్య, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కందుల దుర్గేష్‌నీ కలిసిన చెంగారి శివప్రసాద్



**రాజంపేట, మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర పర్యాటక మంత్రివర్యులు కందుల దుర్గేష్ ని తిరుపతి ఫార్చున్ గ్రాండ్ రిడ్జి హొటల్ లో జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాయలసీమలో జనసేన పార్టీ పట్ల ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ భాగస్వామ్యం తర్వాత రాయలసీమ వ్యాప్తంగా జనసేన పట్ల పెరుగుతున్న ప్రజల మద్దతును ఆయనను వివరిస్తూ భవిష్యత్తులో జనసేన పార్టీ బలోపేతానికి, అలాగే గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలపై, మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి, సమస్యల గురించి ఆయనకు తెలియజేశారు.

# ఏపీ కిసాన్ కాంగ్రెస్ రాష్ట ఉపాధ్యక్షులుగా సింగం రామకృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

నియామకపత్రం అందజేసిన ఏపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత సింగం రామకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.గత పది రోజుల కిందట రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభా కర్ రావు ఆధ్వర్యంలో సింగం రామకృష్ణారెడ్డిని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు.ఈ సంద ర్భంగా విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ చేతుల మీదుగా సింగం రామకృష్ణారెడ్డి ఉత్తర్వులు అందుకు న్నారు.ఉమ్మడి కడప,అన్నమయ్య జిల్లాలో ఈయనకు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంది.దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీ తులసి రెడ్డిల తో మంచి పరిచయాలు ఉన్నాయి.గత 40 సంవత్సరా లుగా కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా కొనసాగుతున్నారు.ముఖ్యంగా రైతుల సమస్యలపై నిత్యం పోరాడుతున్నారు.ఈయన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు. మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతోపాటు పలు అంశాలపై వై.యస్ షర్మిలతో సింగం రామకృష్ణారెడ్డి చర్చించారు.



# ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయాలి

– జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి – ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పెండింగులో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున డిమాండ్ చేశారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మదనపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ఉన్నత విద్య అనేది విద్యార్థులకు గుదిబండల మారిందన్నారు. నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 77ను రద్దు చేసి ప్రైవేటు కళాశాలలో పీజీ చదివేటువంటి విద్యార్థులకు కూడా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. అంతే కాకుండాకొత్తగా మొదలైనటువంటి మెడికల్ కళాశాలలో ప్రభుత్వం తెచ్చినటువంటి పీపీపీ విధానాన్ని రద్దుచేసి పూర్తి స్థాయిలో గవర్నమెంట్ ద్వారానే కళాశాల నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఆయన రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాలు పర్యటిస్తూ ప్రతి జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను సందర్శిం చినా,ఎక్కడ కూడా సరైన వసతులులేవని మండి పడ్డారు.రాష్ట్రంలో మెడికల్ విద్య సామాన్య విద్యా ర్థులకు అందని ద్రాక్షగా మారిందన్నారు. పెండిం గులో ఉన్న 7 టర్మ్ల స్కాలర్ షిప్స్ ఫీజు రియ ంబర్స్ మెంట్ విడుదల చేయాలనిలేనిపక్షంలోఏబీవీపీరాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతుందని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కన్వీనర్ సాయి హితేష్,అశ్విత్, వెంకట రమణ,సాయిప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ ప్రజలకు సూపర్ హిట్ సంక్షేమం

సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడంలో ముందుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తు తరాలకు స్థిరమైన ఆర్థిక సామాజిక బలాన్ని అందించేందుకు మరో మైలు రాయిగా సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు.అభివృద్ధి పారదర్శకత సమాజంలోని ప్రతి వర్గానికి మద్దతు అనే మూడు సూత్రాలను కాపాడుకుంటూ ఆయన తీసుకున్న ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు కొత్త ఆశల దీపాలను వెలిగిస్తున్నాయి. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్య దర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఈ సూపర్ సిక్స్ పథకాలు నిజంగా ప్రజల హృదయాలను గెలుచు కున్నాయి. రైతు నుండి యువకుడు మహిళ నుండి వృద్ధుడు వరకు ప్రతి ఒక్కరికి అండగా నిలిచే ఈ పథకాలు ప్రజల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తున్నాయి.ఇది నిజంగా సూపర్ హిట్ సంక్షేమం అని పేర్కొ న్నారు.రాష్ట్రంలో ప్రతి వర్గానికీ నేరుగా ఉపశమనాన్ని అందించే ఆరు అద్భుత సంక్షేమ పథకాలతో ప్రభుత్వం సూపర్ సిక్స్ అనే మహత్తర సంకల్పాన్ని ప్రకటించింది. ఈ పథకాలు రైతు నుండి మహిళ యువకుడు నుండి వృద్ధుడు వరకు ప్రతీ ఇంటి గుండెను తాకే విధంగా రూపకల్పన చేయబడ్డాయి. సమగ్ర అభివృద్ధి ఆర్థిక సురక్ష, సామాజిక న్యాయం లక్ష్యంగా ఈ పథకాలు నిలుస్తున్నాయి.ఈ సూపర్ సిక్స్ పథకాలుకేవలం సంక్షేమం మాత్రమే కాదుసమాజంలోఆర్థిక స్వావలం బనకు, విద్యా పెంపుదలకు మహిళా సాధికారతకుమార్గ దర్శకాలు వ్యవ సాయ రంగం ఉత్సాహం యువతకు ఉపాధి భరోసా వృద్ధుల జీవనోపాధి ప్రతీ వర్గానికి ఇది చక్కటి ఆర్థిక మద్దతుగా ప్రభుత్వ ఈ పథకాలను పారదర్శకంగా అమలు చేయడానికి ప్రత్యేక సాంకేతిక వేదికలను సిద్ధం చేసింది.లబ్ధిదా రులకు నేరుగా డైరెక్ట్



బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నిధులు చేరేలా ఏర్పాట్లు జరుగు తున్నాయి. సమా జంలోని ప్రతీ వర్గాన్ని కవరిస్తూ పేద మధ్యతరగతి కుటుం బాలకు అండగా నిలిచే సూపర్ సిక్స్ పథకాలు నిజంగా ప్రజలకు సూపర్ హిట్ సంక్షేమం అని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు.

# పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలి

- ఎంపీడీవో కార్యాలయం వద్ద కురవంక పంచాయితీ కార్మికుల నిరసన

- బహుజన యువసేన నాయకుల సంఘీభావం



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** పెండింగులో ఉన్న రెండు నెలల వేతనాలు సత్వరమే చెల్లించా లంటూ కురవంక పంచాయతీ కార్మికులు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.వారి నిరసన బహు జన యువసేన నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీ కార్య దర్శి మంజుల కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని,వారితో అమ ర్యాదగా ప్రవర్తిస్తు న్నారని ఆరోపించారు.గత రెండు నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని,ఈ సమస్యపై ఆమెకు ఎన్నిసార్లు విన్న వించినా ఆమె పట్టించుకోవడం లేదని నేను మీకు జీతాలు పెట్టనని,గతంలో ఉన్న సెక్రటరీని పిలిచి జీతాలు పెట్టించుకోండని,ఇష్టమైతే పని చేయండి లేకపోతే మానేయండని కార్మికులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు.దీంతో చేసేది లేక కార్మికులు బహుజన యువసేనను ఆశ్రయిం చారని,వారికి మద్దతుగా తాము నిరసన చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ మంజుల పంచాయతీరాజ్ నిబంధన లు ,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నారన్నారు.సొంత ప్రయోజనాల కోసం సొంత మండలంలో నియామకం పొంది,ప్రజలను కార్మికులను ఇబ్బందులు గురిచేస్తు న్నారన్నారు. ఉన్నత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సదరు పంచాయతీ అధికారిణిపై చర్యలు తీసుకోక పోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాధికారులు సొంత ప్రయోజనాలకు కాకుండా,ప్రజాప్రయో జనాల కోసం పనిచేయాలని హితవు పలికారు. ఇప్పటికైనా ఈ సమస్యపై వెంటనే స్పందించి కార్మి కులకు జీతాలు చెల్లించాలని,స్థానికురాలైన మంజు లని వెంటనే వేరే మండలానికి బదిలీ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కురువంక పంచాయతీ వార్డ్ మెంబర్ కృష్ణ మూర్తి,వైస్ సర్పంచ్ నాగరాజు,కురవంక పంచా యతీ కార్మికులు హనుమంతు, కేశవ, సురేష్, బత్తాంజి,శంకర, రెడ్డెమ్మ,అలివేలు ,బహు జన యువసేన నాయకులు హరి,శశి కుమార్, వినయ్, జగదీష్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

